# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో విలసిల్లాలి

**-కేంద్ర సమాచార సహాయమంత్రి డాక్టర్ మురుగన్**

తిరుమల, జులై 7(ప్రభాతవార్త)ప్రతినిధి:




శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో సంపదతో విలసిల్లాలని కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయమంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ ఆకాంక్షించారు. తమిళప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. మంత్రి వెంట లైజన్ ధికారి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య ఉన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో మీ కోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి: కలెక్టర్**

తిరుపతి కార్పొరేషన్, జులై 7, ప్రభాతవార్త



కలెక్టర్ వెంకటేశ్వర్

ఈ నెల 8వ తేది సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో మీ కోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు సదరు మీ కోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమా నికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం తెలిపారు. అలాగే డివిజన్,, మండల కార్యాలయాల్లో, తహశీల్దార్, ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులు విధిగా పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు.

# దేవస్థానం నిర్లక్ష్యం : భక్తులకు శాపం

**వాహనాల మండపం రాళ్ళు పడి ఇద్దరికి గాయాలు**
**అందుబాటులో లేని దేవస్థానం అంబులెన్స్ డ్రైవర్**
**సొంత కారులో తిరుపతికి**





గాయపడ్డ తల్లి కుమారుడు, రాజగోపురం ఆవరణలో అడ్డదిడ్డంగా వేసిన మండపం నిర్మాణం రాళ్ళు

శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనలో ఇంజనీరింగ్ విభాగం పని తీరు దారుణంగా మారింది. సుమారు పది సంవత్సరాలుగా సాగుతున్న వాహనాల మండపం రాళ్ళు జారి పడి ఇద్దరు గాయపడ్డ సంఘటన ఆదివారం సాయంత్రం రాజగోపురం వద్ద చోటు చేసుకుంది. బాధితులు లబోదిబో మంటుంటే వారిని చికిత్స కోసం వైద్యశాలకు పంపాలంటే అర్ధగంట దాటినా దేవస్థానం అంబులెన్స్ డ్రైవర్ అందుబాటులో లేదంటే దేవస్థానం జవాబుదారి తనం అర్థమౌతుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ కాలనీకి చెందిన ప్రద్యుమ్న శర్మ కుటుంబానికి చెందిన భార్య ఉమ(40) కుమారుడు సాకేత్(12)లతో పట్టణంలోకి పనిగా వచ్చారు. ప్రద్యుమ్న శర్మ భార్య, కుమారులను రాజగోపురం వద్ద వదలిపెట్టి పనిగా వెళ్ళారు. ఆహ్లాదకరవారణంలో వారు నడుచుకుంటూ అక్కడ నిలబెట్టిన ఓ రాయిని ఆనుకున్నారు. మరి ఆ రాయిని ఎంత వయ్యారంగా నిలబెట్టారో ఏమో కాని రాయి వాలింది. ఉమ, సాకేత్ మీద పడింది. ఇద్దరు గాయపడ్డారు. ఇద్దరి కాళ్ళ మీద రాయి వాలింది. దాంతో అక్కడ హాహా కారాలు చోటు చేసుకున్నాయి. ఉమ ఒకాలికి ఫ్రాక్చర్ అయినట్లుంది. కాలు వాసింది. అయితే అక్కడ ఉన్న సెక్యూరిటి చుట్టు ముట్టారు. ఆటోను పిలవటానికి ప్రయత్నించారు. కానీ దేవస్థానం అంబులెన్స్‌కు ఫోన్ చేస్తే డ్రైవర్ అందుబాటులో లేదు. దాంతో బాధితులు తమ సొంత కారులో తిరుపతికి వెళతామని నొచ్చుకున్నారు. సమాచారం తెలిసిన వెంటనే సమీపంలో నివాసముంటున్న బంధువులు అక్కడకు చేరుకున్నారు.

**ఐదేళ్లు అరచేతిలో స్వర్గం చూపి . . . చివరకు పూర్తి చేయకుండానే . . .**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న రాజగోపురం 2010లో కుప్ప కూలింది అప్పటి నుంచి నిర్మాణానికి సుమారు ఎనిమిది ఏళ్ళు పట్టింది గోపురం నిర్మాణానికి అడ్డంకిగా ఉందని వాహనాల మండపాన్ని తొలగించారు. తరువాత మండపం పనులు పూర్తి చేయటానికి ఏళ్ళ తరబడి పనులు జరుగుతూనే ఉన్నాయి. శివరాత్రి ముందు పాలకులు హడావిడి కనబడుతుంది. ఐదేళ్ళ పాటు పరిపాలించిన పాలకులు అదిగో పూర్తి ఇదిగో పూర్తి అయి అరచేతిలో స్వర్గం చూపారు. ఈ మండపానికి సంబంధించిన రాళ్లను రాజగోపురం ఆవరణలో నిర్లక్ష్యంగా అడ్డదిడ్డంగా వదిలి పెట్టారు. చివరకు పూర్తి చేయనే లేదు. నిర్మాణానికి సంబంధించిన రాళ్లను వదలిపెట్టారు. ఇక్కడ సెదతీర్చటానికి సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వచ్చిన వారికి రాళ్ళు ప్రమాదకరంగా మారాయి. ఇంజనీరింగ్ శాఖ పని తీరుకు రాజగోపురం ఆవరణలో అడ్డదిడ్డంగా వేసిన రాళ్ళే నిదర్శనం గా చెప్పవచ్చు. అదికారులు రాహుకేతుదోష నివారణ పూజలు, ఆదాయాలు తప్ప మరే అంశాలను పరిగణలోకి తీసుకోవటం లేదు. ఇంజనీరింగ్ విభాగం పని తీరు అయితే వేరే చెప్పక్కర్లేదు.

# పక్కా స్కెచ్‌తో ఎటిఎం దోపిడి

**- ముసుగులు తొడుక్కొని రూ.25.90 లక్షలు దోపిడి చేసిన దుండుగులు**
**- కారులో తమిళనాడు వైపు పరారీ**

గుడిపాల, జులై 7 ప్రభాతవార్త:

గుడిపాల ఎంపిడిఓ కార్యాలయ సమీపంలోని ఎస్‌బిఐ ఎటిఎం కేంద్రంలో ఆదివారం తెల్లవారుజాము 3.30 గంటలకు ముగ్గరు ముసుగు దోపిడి దొంగలు 25.90 లక్షల రూపాయల నగదును దోచుకెళ్ళారు. ఎటిఎం కేంద్రంలో దోపిడికి పాల్పడిన ముగ్గరు వ్యక్తులు పక్కా స్కెచ్‌తో ఈ దోపిడి చేసినట్లు తెలుస్తోంది. తెల్లవారుజాము 3.30 గంటలకు కారులో ఎటిఎం కేంద్రంకు వచ్చిన దోపిడి దొంగలు తమ వద్ద వున్న గ్యాస్ కట్టర్లతో రెండు ఎటిఎం మిషన్ డోర్లను కట్ చేశారు. ఎటిఎం మిషన్ డోర్లు ఓపెన్ కావడంతో అందులో వున్న నగదును సులభంగా దుండగులు తీసుకెళ్ళారు. ఎటిఎం కేంద్రంలోకి ప్రవేశించకముందే దుండగులు దోపిడికి పాల్పడిన అనంతరం తాము పట్టుబడటానికి అవకాశాలు లేకుండా చేయడానికి పక్కాగా ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. దుండగులు ఎటిఎం సెంటర్‌లోని సిసి కెమెరాలకు స్ప్రే పెయింటింగ్‌లు వేసి అన్ని పవర్ కేబుళ్ళను దుండగులు కట్ చేశారు. ఆపై గ్యాస్ కట్టర్లు తీసుకుని దుండగులు రెండు ఎటిఎం మిషన్ డోర్లను కట్ చేసి అందులోని నగదును తీసుకెళ్ళారు. సిసి కెమెరా ఫుటేజ్‌లో ఈ దోపిడికి పాల్పడింది ముగ్గరే అని ప్రాథమికంగా నిర్ధారించినప్పటికీ ఈ దోపిడి చేయడానికి వచ్చిన కారులో ఎంత మంది వున్నారనే విషయం తెలియని పరిస్థితి ఏర్పడింది. కారు డ్రైవర్ ఈ దోపిడిలో పాలు పంచుకున్నాడా! లేక కారు డ్రైవర్‌తో పాటు ఇతరులు ఎవరైనా కారులో వున్నారా! అనే విషయం పోలీసుల విచారణలో తేలాల్సి వుంది. గుడిపాల తమిళనాడుకు సరిహద్దుగా వుండటంతో ఎటిఎంలో దోపిడికి పాల్పడిన దుండగులు కారులో తమిళనాడు వైపు వెళ్ళినట్లు సమాచారం. ఎటిఎం కేంద్రంలో దోపిడి జరిగిందనే విషయం తెలిసిన వెంటనే డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవిశంకర్‌రెడ్డి, గుడిపాల ఎస్ఐ నరేంద్రకుమార్ సంఘటనా స్థలం చేరుకుని పరిశీలించారు. అనంతరం ఎస్పీ మణికంఠ చందోలు సంఘటనా స్థలం చేరుకుని దోపిడి జరిగిన తీరును పరిశీలించి దర్యాప్తును ప్రారంభించారు. ఎస్పీ మణికంఠ చందోలు సిసి కెమెరా ఫుటేజ్, బ్రేకింగ్ అలారం, సెన్సార్లలను పరిశీలించి ఈ దోపిడిలో ముగ్గురు దుండగులు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఎటిఎం కేంద్రంలోని సిసి కెమెరాలకు స్ప్రే పెయింట్లు వేసి పవర్ కేబుల్స్‌ను దోపిడి దొంగలు కట్ చేసినట్లు వివరించారు. దోపిడి దొంగలను పట్టుకోవడానికి అన్ని కోణాల్లో దర్యాప్తు వేగవంతం చేశామని, దోపిడి దొంగలను పట్టుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సరిహద్దులోని సిసి ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి దోపిడి దొంగలను వీలైనంత త్వరగా పట్టుకోవడానికి ప్రయత్నిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ ఎటిఎం సెక్యూరిటీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఎటిఎంలో అలారం, సెన్సార్లు మరింత సమర్థవంతంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.






దోపిడి దొంగలు దోచుకెళ్ళడంతో ఖాళీ అయిన ఎటిఎం మిషన్లలోని ర్యాక్‌లు, విచారిస్తున్న ఎస్పీ మణికంఠ చందోలు

## దామలచెరువు సప్లై ఛానల్‌కి

# ఇకనైనా మోక్షం కలిగేనా..?

**ఐదేళ్ల ఎదురుచూపులకి ఇకనైనా జవాబు దొరికేనా..**





పాకాల, జులై 7, ప్రభాతవార్త

మండలం పరిధిలో దామలచెరువు నుంచి పాకాల చెరువు వరకు గొలుసుకట్టు చెరువులకు ఎన్‌టిఆర్ సప్లై ఛానల్ గత వైసిపి ప్రభుత్వం సరైన మెయింటినెన్స్ చేయలేక నిర్లక్ష్యానికి వదిలేసారు. సర్లై ఛానల్‌కు ఉన్న షట్టర్ గేట్లు పూర్తిగా పాడైపోయాయి. త్వరలో వర్షాకాలం సమీపిస్తూ ఉండడం రైతులు ఈ సారైనా సప్లై ఛానల్ ఎర్త్ జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేసి సాగు, త్రాగు నీరు ఇస్తారని ఎదురుచూస్తున్నారు. సప్లై ఛానల్ మొదట్లో మల్లప్ప గారి పల్లి చెరువు వరకు సైడ్ వాల్లు ఎత్తు చేస్తే గాని సరైన రీతిలో నీటిని డ్రా చేయడం సాధ్యం కాదు. తాగు సాగునీటి అవసరార్థం ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సప్లై ఛానల్ మరమ్మతులు పనులు పూర్తి చేసి అలాగే తడకర చెరువు కింద ఒడ్డు కట్ట కోతకు గురై ఉండడం ఒడ్డు మరమ్మత్తులు కూడా పూర్తి చేసి చెరువులుకు నీటిని అందిస్తారని రైతులు ఆయకట్టుదారులు కోరుతున్నారు.

# పేదలు లేని సమాజ నిర్మాణం

**- అన్నదాతలకు అండ, మ్యాంగో బోర్డు ఏర్పాటుకు చర్యలు**
**- విశ్వవిద్యాలయం ఏర్పాటుతో పాటు విద్య, వైద్య రంగాలకు పెద్దపీట**
**- తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు**



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

చిత్తూరు, జులై 7 ప్రభాతవార్త:

పేదలు లేని సమాజ నిర్మాణం చేసి జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు వెళ్ళాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ అధ్యక్షతన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు తమ అధినేత, సిఎం నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం కోరి కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. తాను ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి జిల్లా అభివృద్ధికి సంబంధించి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ లేఖలు అందించడం జరిగిందన్నారు. జిల్లా రైతుల అభ్యున్నతిని దృష్టిలో వుంచుకుని మామిడి రైతుకు చేయూత ఇవ్వడానికి మ్యాంగో బోర్డు ఏర్పాటుకు సహకారం అందించాలని కోరడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేయడానికి జిల్లా కేంద్రం చిత్తూరులో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎంఎస్ఎంఇలు స్థాపించడానికి తోడ్పాటు అందించాలని కోరినట్లు వివరించారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి యువత ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు. పేదల సొంతింటి కల సకారం చేయడా నికి టిడ్కో ఇళ్ళ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించడానికి సిద్ధంగా వుందన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జీ మునిరత్నంనాయుడు, మాజీ మేయర్ కఠారి హేమలత, రాష్ట్ర పార్టీ అధికారప్రతినిధులు వెంకిటీల సురేంద్రకుమార్, అశోక్, రాథేయ్‌కన్‌స్ట్రక్షన్స్ అధినేత రాథేయ్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు అరుణ, రిటైర్డ్ ఎస్పీ చిన్నస్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల కోసం టిడిపి నేతల ప్రయత్నాలు

**పోలేరమ్మ ఆలయం ఛైర్మన్ పదవి కోసం తీవ్ర పోటీ**

వెంకటగిరి, జులై 7, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీకి చెందిన నాయకులు నామినేటెడ్ పోస్టులకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వెంకటగిరి నియోజకవర్గంలోని ప్రముఖ ఆలయాలైన గ్రామ శక్తి పోలేరమ్మ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలు ఛైర్మన్ పదవి కోసం తీవ్రంగా నాయకులు పోటీ పడుతున్నారు. వెంకటగిరి, రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవులకు గిరాకీ పెరిగింది. వైసిపి ప్రభఉత్వంలో ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ విజయం సాధించడంతో ఈ పదవులను ఎవరికి ఇస్తారని నాయకులు చర్చించుకుంటున్నారు. వెంకటగిరి ఏఎంసి ఛైర్మన్ పదవిని భాస్కరరావు ఆనం ఇచ్చారు. ఇంకా పలు నామినేట్ పోస్ట్ కోసం ఆశావహుల సంఖ్య పెరిగింది. నామినేటేడ్ పదవులు ఎవరిని వరిస్తాయో వేచి చూడాలి.

## కాణిపాకంలో పోటెత్తిన భక్తజనం

**-దర్శనానికి నాలుగు గంటల సమయం**

కాణిపాకం, జూలై 7 ప్రభాతవార్త:




కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీవుంటుంది. ఆదివారం సె లవు రోజు కావడంతో ఆలయ దర్శనార్థం పెద్ద ఎత్తున తరలివచ్చారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రంల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తిరుమల వెళ్ళే తీర్థజనం కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆల యంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు 4 గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. మరో వైపు తిరువణ్ణామలై వెళ్ళే భక్తులు వచ్చిన బస్సులు

## సిఎం సొంత జిల్లాలో ... విశ్వవిద్యాలయాల్లో ఇంకా వైసిపి అధికారులే!

తిరుపతి, జులై 7(ప్రభాతవార్త)న్యూస్‌నెట్‌వర్క్:

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లాలోని పలు విశ్వవిద్యాలయాల్లో ఇంకా గత వైసిపి నేతలకు వంతపాడిన అధికారులే కొనసాగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో ఆయా జిల్లాల మంత్రులు, వైసిపి నేతలు తమకు నచ్చినవారిని, తాము చెప్పినట్లు తల ఆడించేవారిని సరస్వతినిలయాలైన విశ్వవిద్యాలయాల ఉపకులపతులుగా, రిజిస్ట్రార్‌లుగా, రెక్టార్‌లుగా మరీ ఏకంగా విభాగాధిపతులుగా అనర్హులకు అందలమెక్కించి తమ పనులు చక్కబెట్టుకున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇప్పటికీ రాష్ట్రంలోనేగాక దేశంలోనే కొంతప్రత్యేకత ఉన్న, ప్రఖ్యాతిగాంచిన తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తొలి మహిళ విశ్వవిద్యాలయం అయిన పద్మావతి మహిళ విశ్వవిద్యాలయాల్లో మరీ రాజకీయ ప్రమేయం పెరిగిపోయి విచ్చలవిడిగా పదోన్నతులు, అడ్డగోలు పోస్టింగ్‌లతో అందలమెక్కించి తమ పనులు చక్కబెట్టుకున్నారనే ఆరోపణలు ఆయా విశ్వవిద్యాలయాల టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, టిడిపి కూటమి సర్కార్ రావడంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పాలన ఆరంభమైంది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు దక్కించుకుని ఊహల్లో తేలియాడుతున్న, విశ్రాంత అధ్యాపకులు, ఉద్యోగులు తిరిగి పలు హోదాల్లో నియమితులవడంపై ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. దీంతో గత ప్రభుత్వంలో వైసిపి బ్రాండ్ అధికారులు కీలక పదవుల్లో పెత్తనం చలాయిస్తున్నారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. ఈ నేపథ్యంలో రెండు వారాలకుముందే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో, కార్యాలయాల్లో, విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతులు, రిజిస్ట్రార్‌లు, రెక్టార్‌లుగా విశ్రాంత ఆచార్యులు ఉంటే వారికి వారే పదవులకు రాజీనామా చేయాలనేది ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే ఉత్తర్వులు వెలువడిన రెండు వారాలు కావస్తున్నా, జులై మొదటి వారం ఆరంభమైనా ఇంకా కొందరు ఆయా పోస్టుల్లో కొనసాగుతున్నారు. సిఎం చంద్రబాబు సొంత జిల్లా ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ప్రధానంగా తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య శ్రీకాంత్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హెుస్సేన్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఇక్కడ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా సీనియర్ ఆచార్యులు చంద్రయ్యకు బాధ్యతలు అప్పగించారు. అలాగే పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య భారతి గత సోమవారం పదవికి రాజీనామా చేశారు. ఇక్కడ రిజిస్ట్రార్‌గా ఆచార్య రజినీ ఇంకా ఆ పదవిలో కొనసాగుతున్నారనేది వర్సిటీ వర్గాల్లో గుప్పుమంటోంది. ఆమె గతంలో వైసిపి ప్రభుత్వ పెద్దలతో అంటకాగారనే ఆరోపణలు ఉన్నాయి. కాగా కుప్పం ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి తమ పదవులకు రాజీనామా చేయాలేదు. ఇప్పటికే వీరి వ్యవహారంపై ఆయా వర్సిటీల్లో వర్గపోరు నడుస్తోంది. ఇప్పుడు ప్రభుత్వం ఆదేశాలు తుంగలోతొక్కి ఆ పదవుల్లో కొనసాగుతూ పెత్తనం చలాయిస్తున్నారని వర్సిటీ వర్గాలు బాహాటంగా వ్యాఖ్యానిస్తోంది. సాధారణంగా వర్సిటీల ఉపకులపతుల నియామకం సెర్చ్ కమిటీ ఏర్పాటుచేసి ఈ కమిటీ ప్రతిపాదించిన ముగ్గురు సీనియర్ ఆచార్యులు, అనుభవజ్ఞులను ఎంపికచేసి గవర్నర్‌కు సీల్డు కవర్ పంపుతారు. ఛాన్సెలర్ హోదాలో గవర్నర్ అనుభవం, అర్హత ఉన్న ఆచార్యులను ఉపకులపతులుగా నియమిస్తారు. అయితే గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వ పెద్దలు చెప్పిన వారినే ఉపకులపతులుగా, రిజిస్ట్రార్‌లుగా విశ్వవిద్యాలయాల్లో కూర్చోబెట్టి తమ వారికి పెత్తనం ఇచ్చారనేది నేటికీ బోధన సిబ్బందిలో అంతర్మథనం.








## ఆషాడం ఆదివారం కొండ నిండిన భక్తజనం



బోయకొండ(చౌడేపల్లి), జూలై 7 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ ఆలయానికి యాత్రీకుల రద్దీ పెరిగింది. ఆషాడమాసం తొలి ఆదివారం కావడంతో రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలివచ్చారు. దీంతో కొండ భక్తజన సంద్రమైంది. వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. కొండ కింద నుంచి అమ్మవారి సన్నిదానానికి వెళ్ళే మార్గాలన్నీ ట్రాఫిక్ వలయంలో చిక్కుకొన్నాయి. అపసవ్య దిశలో వాహనాలకు అనుమతి ఇవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. తేదేపా ప్రముఖ నాయకులు లక్ష్మీపతిరాజు, సుబ్బు, గడ్డంవారిపల్లి వెంకట్రమణలు అమ్మవారిని దర్శించుకొన్న ప్రముఖుల్లో వున్నారు. సాయంత్రం వరకు క్యూలైన్లలో భక్తులు కిటకిటలాడారు. ఆలయ ఇఓ చంద్రమౌళి, అధికార, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌ను సత్కరించిన జనసేన నేతలు

కుప్పం, జూలై 7 ప్రభాతవార్త



తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌ను పూతలపట్టు నియోజకవర్గ జనసేన నేతలు ఘనంగా సత్కరించారు. జనసేన నేత మహేష్ స్వేరో అధ్వర్యంలో నేతలు ఎమ్మెల్సీ డా॥ కంచర్లను కలసి దుశ్శాలువ, కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకుడి చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అజిత్ శ్రీరాముల, వినోద్‌కుమార్, బాలకృష్ణ యాదవ్, యువరాజు, భరత్, జీవి, సాయి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా తెదేపా సమావేశానికి హాజరైన కుప్పం నేతలు

కుప్పంరూరల్, జూలై 7 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఆదివారం చిత్తూరులో జరిగింది. ఈసర్వసభ్య సమావేశానికి కుప్పం నుంచి ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావుతో వారు సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

## నేడు పోలీస్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్

చిత్తూరు, జులై 7 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు పాత జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి పోలీస్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మణికంఠ చందోలు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమంలో పోలీసు అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతో అంచెలంచెల అభివృద్ధి

– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు

గుడిపాల, జులై 7 ప్రభాతవార్త:



రాష్ట్రం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు అన్నారు. మండల కేంద్రం గుడిపాల, నారగల్లు, 190 రామాపురం, ఎఎల్‌పురం తదితర ప్రాంతాల్లో ఆదివారం జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చెందబోతుందన్నారు. ప్రజల సక్షేమమే లక్ష్యంగా సిఎం, డిప్యూటీ సిఎంలు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాను అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.గాంధీ, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, సీనియర్ నాయకులు బాలాజీ నాయుడు, చెన్నకేశవులు, మాజీ మేయర్ కఠారి హేమలత, ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, జనసేన అధ్యక్షుడు రూప్‌కుమార్, నాయకులు తుమ్మల సాంబశివనాయుడు, సుమతి, మురళినాయుడు, హరిప్రసాద్, గోవిందగౌడ్, శంకర్‌చౌదరి, చంద్రమోహన్, గోపి, సోమనాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టివిఎన్‌ఆర్‌పురంలో జనసేన జెండా ఆవిష్కరణ

పాలసముద్రం, జులై 7 ప్రభాతవార్త:



పాలసముద్రం మండలం నరసింహాపురం పంచాయతీ టివిఎన్‌ఆర్ పురం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. జనసేన జెండాను పవన్, పళనిరెడ్డిలు ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో జిడినెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జీ డాక్టర్ యుగంధర్ పొన్న సతీమణి స్రవంతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజారత్నంరాజు, ప్రకాష్‌రాజు, వెంకటేష్, బిజెపి నాయకులు యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి కూచిపూడి నృత్య నీరాజనం

కాణిపాకం, జూలై 7 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ఆస్థాన మండపంలో ఆదివార కళాకారులచే నృత్య నీరాజనం కార్యక్రమంను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రాచీన కళలు సంప్రదాయాలను ప్రోత్సహించడంలతో భాగంగా ఆదివారం కాణిపాకం దేవస్థానం, చిత్తూరు జయంతి స్కూల్ ఆఫ్ కూచిపూడి వారి సంయుక్త ఆధ్వర్యంలో కచిపూడి నృత్య ప్రదర్శనలు కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమం భక్తులను ఎంతో అలరించింది. కళాకారులకు దేవస్థానం తరపున అధికారులు ప్రశంసా పత్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో కూచిపూడి కళాశాల వ్యవస్థాపకులు వనజాక్షి, చలపతి, కళాకారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## దురాక్రమణకు ప్రతిరూపం జెటౌన్ నిర్మాణం

పుంగనూరు,జూలై 7 ప్రభాతవార్త:



పట్టణ బైపాస్‌లో నిర్మాణంలో ఉన్న జెటౌన్ దురాక్రమణకు ప్రతిరూపమని సిపిఐ నాయకులు ఆరోపించారు. ఈమేరకు ఆదివారం వారు జెటౌన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నిర్మిస్తున్న ఈ జెటౌన్ నిర్మాణంలో తీగలమ్మ చెరువు దురాక్రమించారన్నారు. దీంతో పాటూ ఆర్ అండ్‌బి రోడ్డును కూడా కబ్జా చేశారని ఆరోపివంచారు. చెరువును ఆక్రమించడం వల్ల చెరువు నిండితే నీరు పుంగనూరు పట్టణంలోనికి ప్రవేశిస్తుందన్నారు.పుంగనూరు చరిత్రలో ఇంత పెద్దదురాక్రమణాలు బాహాటంగా సాగడం,వాటికి అధికారులు కూడా వంత పాడడం దారుణమన్నారు. రాజకీయ అండదండలతోనే ఈదురాక్రమణలు సాగాయని ఆరోపించారు.ఇదే విధంగా భీమగానిపల్లి చెరువులో 18 ఎకరాలు దురాక్రమణకు గురైందన్నారు.సుగాలిమిట్టవద్ద పేదల భూములు దురాక్రమించారన్నారు.

## ఈడిగ గౌడ్ కులస్తులకు కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలి

కుప్పం, జూలై 7 ప్రభాతవార్త



కుప్పం నియోజకవర్గంలో ఉన్న ఈడిగ గౌడ్ కులస్తులకు కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని సంఘ నేతలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కెవిఎస్ కాంప్లెక్స్‌లో నియోజకవర్గ ఈడి గౌడ్ సేవా సంఘం ఆత్మీయ సమావేశం గడ్డూరు గోవిందప్ప అధ్యక్షతన జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి కృష్ణమూర్తి గౌడ్, పలమనేరు రాధాకృష్ణ గౌడ్, ముద్దనపల్లి త్యాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం పట్టణంలో స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అలాగే కల్లుగీత కార్పోరేషన్ ద్వారా రుణాలు అందించడంతో పాటు కార్పోరేషన్ డైరెక్టర్ పదవుల్లో కుప్పం వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈసందర్భంగా ఇటీవల మృతి చెందిన సెల్వరాజ్ కుటుంబానికి సంఘం తరపున నలభై వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సంఘ నేతలు నారాయణమూర్తి, లక్ష్మీపురం వెంకటేష్, రాజగోపాల్, ఇఎం సుధాకర్, హరినాథ్‌గౌడ్, జయపాల్, ఈడిగ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## అయ్యప్ప మాల ధరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

సదుం, జూలై 7 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి,పుంగనూరు శాసనసభ్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం నుంచి అయ్యప్ప దీక్షను తీసుకున్నారు. ఉదయం తిరుపతిలోని కపిలతీర్థం ఆలయంలో అయ్యప్పమాల ధారణ తీసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి యర్రాతివారిపల్లెలోని అయ్యప్ప ఆలయానికి విచ్చేశారు. ఆలయంలో వినాయకుడు, ఆంజనేయస్వామి,నాగమల్లేశ్వరస్వామి, నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి నంబూద్రి నారాయణన్ అయ్యప్పకు పూజలు చేసి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, మదనపల్లె మునిసిపల్ వైస్‌ఛైర్మెన్ జింకావెంకటాచలపతి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, పీలేరు సింగిల్‌విండో మాజీ ఉపాధ్యక్షుడు నాగరాజ, సర్పంచి యండపల్లె మనోహరరెడ్డి,సదుం ఉపసర్పంచి బాబురెడ్డి, పుంగనూరుకు చెందిన వైకాపా నాయకులు తుంగా మంజునాద్, సత్యన్న, దామోదరరెడ్డి, భాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు కలిసి సమస్యలు విన్నవించారు. అంతకుముందు అయ్యప్పస్వామి వారి ఆలయంలో తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అయ్యప్ప దీక్ష తీసుకున్నారు.

## వైభవంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

చౌడేపల్లి, జూలై 7 ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అదే విధంగా ఉద్యమపార్టీ



వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. మండలంలోని ఎ.కొత్తకోట, పలగార్లపల్లి, తిరుమణిపల్లి, మల్లెలవారిపల్లి తదితరల ప్రాంతాల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఉద్యమ పార్టీ ఆవిర్భవించన తీరు, సమాజంలో నిలదొక్కుకొన్న విషయాలను పలువురు వక్తలు తెలియజేసారు. రాబోయే రోజుల్లో వర్గీకరణ ఫలాలు అందరికీ అందుతాయన్నారు. ఎంఎస్‌పి మండల నాయకుడు బాజిగం హరిబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజప్ప, మల్లూరి హరిబాబు, పగడాల గోవిందు, నారాయణ, చంద్రప్ప, నాగరాజ, సుబ్రమణ్యం, నరేష్, మునిరత్నం, ఆయా గ్రామాల ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## గూడూరులో పశుగ్రాస వారోత్సవాలు

గూడురు, జులై 7, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో పశుగ్రాస వారోత్సవం సందర్భంగా పాడి రైతులకు పశుగ్రాసంపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిమేత లేనిదే పాడి ఎప్పుడు లాభసాటి కాదన్నారు. నాణ్యమైన పశుగ్రాసాలను పండించి శాస్త్రీ పద్ధతుల్లో పశువుల మేపినట్లయితే అధిక పాల ఉత్పత్తి సాధిస్తూ, పాల ఉత్పత్తి ఖర్చు తగ్గించవచ్చు అన్నారు. పశుగ్రాసాలు రుచికరంగా ఉండడం వల్ల పశువులు ఇష్టంగా తింటాయాన్నారు. పశుగ్రాసాలతో మేపిన పశువులు ఆరోగ్యకరంగా ఉండి, వ్యాధి నిరోధక శక్తికి కలిగి ఉంటాయన్నారు. దీనివలన పశువులు వ్యాధులు బారిన పడవు అన్నారు. అనంతరం పసు గ్రాసాల్లోని రకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

గూడూరు, జులై 7, ప్రభాతవార్త



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆ క్లబ్ అధ్యక్షు డు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోనే గమల్ల పాలెంలోని వృద్ధాశ్రమంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాగ వెంకట శివ కుమార్ దాతృత్వం తో వృద్ధులకు ఛాయిస్ ఫుడ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి, వారు కోరుకున్న భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బివి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే వృద్ధాశ్రమంలో చాయిస్ ఫుడ్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించే వారికి కోరుకున్న ఆహారాన్ని అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు దశరథ రామిరెడ్డి, మునిగిరిష్, మయూరి శ్యామ్, మల్లయ్య, రాంప్రసాద్, బాలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన కాపు బలిజ సంక్షేమ సంఘం నాయకులు

వెంకటగిరి, జులై 7, ప్రభాతవార్త



దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని వారి నివాసంలో అఖిలభారత రాయల్ కాప్స్ అధ్యక్షురాలు అయిన బోళ్ల దేవి నాయుడు, వారి భర్త అయినటువంటి ప్రఖ్యాత హైకోర్టు న్యాయవాది బోళ్ల బాలాజీ, అఖిల భారత రాయల్ క్రాప్స్ జనరల్ సెక్రటరీ తోట కృష్ణయ్య, మంత్రిని కలిసి శ్రీశైలంలో కాపు కళ్యాణ మండపం, వసతి గృహముల కోసం మూడు ఎకరాలు స్థలం కేటాయించాల్సిందిగా కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. అందుకు ఆయనకి మనస్ఫూర్తిగా తెలియజేసున్నామన్నారు. ఇంకా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## సూళ్లూరుపేటలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ

సూళ్లూరుపేట, జూలై 7 ప్రభాతవార్త



సూళ్లూరుపేట పట్టణంలో శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం విజయోత్సవ ర్యాలీ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ తనను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అభినందన సభ నిర్వహించారు. మాజీ ఎంఎల్‌సీ వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలనకు చరమగీతం పాడి సూళ్లూరుపేటలో మంచి మెజార్టీతో టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీని గెలిపించడం సంతోషకరమన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మంచి పేరు తెచ్చుకోవాలని నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, పార్టీ నేతలు ఆకుతోట రమేష్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, కొక్కు శంకరయ్య, చిట్టేటి పెరుమాళ్లు, నెలవల రాజేష్, మాధవనాయుడు, వాకిచర్ల రమేష్, ఎజి కిషోర్, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు, నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కార్గో సేవలకు గది కేటాయించని ఆర్టీసీ అధికారులు

– అవస్థల్లో ప్రజలు

కోట, జూలై 7 ప్రభాతవార్త

ఏపీఎస్‌ఆర్టీసీ ప్రయాణికుల లగేజిని ఆర్టీసీ బస్టాండు నుంచి బస్సుల్లో తీసుకెళ్లేటట్లు చూడాలని ఆ సంస్థ ఆదేశించింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఒకే పాలసీ అమలవుతున్నా కోట ఆర్టీసీ బస్టాండులో మాత్రం సంబంధిత అధికారులు కార్గో సేవలు అందించే ఏజన్సీకి గది కేటాయించలేదు. కార్గో సేవలు అందించే పాయింట్ దూరంగా ఉండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గత మూడేళ్ల నుంచి తమకు గదిని కేటాయించలేదని ఏజన్సీ నిర్వాహకులు సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇదే విషయమై ఆర్టీసీ అధికారులను 'ప్రభాతవార్త' వివరణ కోరగా పొంతనలేని సమాధానాలిస్తున్నారు.

## ఇంటింటికి రేషన్.. దేశానికే ఆదర్శం

– ఎండియు ఆపరేటర్ల రాష్ట్ర అధ్యక్షుడు కిషోర్

కోట, జూలై 7 ప్రభాతవార్త

గత ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికీ రేషన్ దేశానికే ఆదర్శమని రాష్ట్ర ఎండియూ ఆపరేటర్ల యూనియన్ అధ్యక్షుడు కిషోర్ అన్నారు. ఆదివారం కోట మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కోటలో విలేఖరులతో మాట్లాడుతూ ఈ పథకాన్ని ఈ నెలాఖరుతో ప్రభుత్వం రద్దు చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. దివ్యాంగులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు గతంలో రేషన్ పంపిణీ సమయంలో ఐదు కిలోమీటర్ల నుంచి పది కిలోమీటర్ల వరకు వాగులు వంకలు దాటి తెచ్చుకునే వారని చెప్పారు. అయితే 2020 నుంచి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ పథకం దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఎండియు వ్యవస్థ పేదలకు సేవ చేసిందని, నిరుద్యోగులైన యువతకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి కార్పొరేషన్ ద్వారా వాహనాలు అందించి గత ప్రభుత్వం ఎండియు వ్యవస్థను తీసుకొచ్చిందని చెప్పారు. దీనిద్వారా 9,260 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. మూడున్నర సంవత్సరాల నుంచి ఈ వ్యవస్థ పేదల్లోకి వెళ్లిందన్నారు. నాడు అవినీతిమయంగా ఉన్న డీలర్ల వ్యవస్థను రద్దు చేసి ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల ఎండియు ఆపరేటర్ల అధ్యక్షుడు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## కోటమ్మ ఆలయానికి శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటం బహూకరణ

కోట,జూలై 7 ప్రభాతవార్త



కోటలో వెలసిన కోటమ్మ ఆలయంకు రాఘవాపురానికి చెందిన యువ నాయకుడు రాజేంద్ర, (రాజ) ఆదివారం ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్‌మోహన్ రెడ్డికి శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని బహూకరించారు. ఇటివల కోటలో జరిగిన అమ్మవారి జాతరకు తాను రాలేకపోయాయని రాజేంద్ర చెప్పారు. భక్తుల కోర్కెలు తీర్చి కోటమ్మ ఆలయాంకు జగన్మోహన్ రెడ్డి ధర్మకర్తగా ఉండి సేవలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో ఈ ఆలయం ఎంతో అభివృద్ధి చెందడం అభినందనీయమన్నారు.ఆలయంలో జరగబోవు అభివృద్ధి కార్యక్రమాలల్లో తాను కూడా భాగస్వామం అవుతానని రాజేంద్ర చెప్పార

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, జులై 7 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశమందిరంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరు హాజరై ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు.

## పలాస ఎంఎల్‌ఏను కలసిన గౌడసంఘ నాయకులు

శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త



గౌడ కుల పితామహులు స్వర్గీయ సర్దార్ గౌతులచ్చన్న మనుమరాలు గౌడకుల ముద్దుబిడ్డ పలాస నియోజకవర్గ ఎంఎల్‌ఏ గౌతు శిరీష తిరుపతి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా తిరుపతి జిల్లా ఈడిగ గౌడ బిసి సాధికార కమిటీ అధ్యక్షులు వాలదాసు తోయిదాక్షులు గౌడ మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆమెను దుశ్శాలువతో సత్కరించి శివయ్య తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తిరుకాల చిరంజీవిగౌడ్, సురగాని మునీశ్వరయ్యగౌడ్, అనగాని ఆనంద్‌గౌడ్, శ్రీనివాసులుగౌడ్, మాకాలదొరబాబు, చిరంజీవిగౌడ్ మరియు అత్తిరాల భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బృందమ్మను సత్కరించిన మహిళలు

శ్రీకాళహస్తిరూరల్, జూలై 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెంకు చెందిన మహిళలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బొజ్జల సుధీర్‌రెడ్డి విజయానికి విశేషంగా కృషి చేసి ప్రజల్ని ఆకట్టుకున్న వారి తల్లి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితారెడ్డిలను సత్కరించారు. ఆదివారం అమ్మపాళెంకు చెందిన జ్యోత్స్న తన సహచరులతో కలసి ఊరందూరు గ్రామంలో ఇరువురిని దుశ్శాలువలతో సత్కరించారు. జరిగిన ఎన్నికల్లో ఎన్నో బెదిరింపులు, దాడులు, అక్రమ పద్ధతిలో గెలవటానికి ప్రయత్నాలు. కానీ ప్రజలు మౌనంగా తమ తీర్పును అందించారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో సుధీర్‌రెడ్డి విజయంకోసంఅహర్నిశలుకంటిమీద రెప్పవాల్చకుండా కృషి చేసి గెలిపించిన ఇద్దరిని సత్కరించారు.

## హెల్మెట్ ధరించండి: ప్రాణాలను రక్షించుకోండి:

శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త

ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని టౌన్ సిఐ నరసింహారావు పిలుపు నిచ్చారు. ఆదివారం సాయంత్రం రామసేతు వంతెన సర్కిల్ వద్ద, సూపర్‌బజార్ కూడలి వద్ద యువతకు ఆయన హితవు పలికారు. రాష్ట్ర హైకోర్టు, జిల్లా ఎస్‌సి ఆదేశాలతో 'హెల్మెట్ ధారణపై యువతకు చైతన్యం' కార్యక్రమాలను సిఐ నరసింహారావు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేడు వాహనాల జోరు పెరిగిందన్నారు. యువత మితిమీరిన స్పీడ్‌తో పరుగులు తీస్తున్నారన్నారు. అయితే స్పీడ్‌తో పాటు మన ప్రాణాల రక్షణ కూడా చూసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరిస్తే ఒక వేళ ప్రమాదం జరిగినా ప్రాణాలకు హాని ఉండదని సిఐ వివరించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో ట్రాఫిక్ ఎఎస్ఐ రియాజ్‌భాషా, కానిస్టేబుల్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పగలు పాలు: మధ్యాహ్నం భోజనం

శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే యాత్రికులు, చుట్టు పక్కల గ్రామాల నుంచి వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు, సాధువులకు, నిరుపేదలకు, పసి పిల్లలకు 'సాంబ్రాణి స్వామి' అందిస్తున్న సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో టూరిస్టుబస్టాండు వద్దకు వచ్చే భక్తులకు 'స్వయంభువు స్వామి' స్థాపించిన సుబ్రమణ్యం స్వామి ఆశ్రమం వద్ద సామాజిక సేవల్లో భాగంగా ఉదయం పాలు, మధ్యాహ్నం భోజనాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి. ఆయన నిధులు ఎక్కడ నుంచి సమకూర్చుకుంటున్నారో ఏమో కాని పేదల సేవల్లో తరిస్తున్నారు. సుమారు 30 సంవత్సరాలుగా 'సాంబ్రాణి స్వామిగా' స్థానికులకు పరిచయమున్న స్వయంభువు స్వామి భక్తుల సేవల్ని విస్తృతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టూరిస్టు బస్టాండుకు సమీపంలో చక్కగా 'సుబ్రమణ్యం స్వామి' ఆశ్రమాన్ని నిర్మించారు. దీనికి అనుబంధంగా గోశాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ గోవులు అందిస్తున్న పాలను కొంత శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకానికి అందిస్తారు. మరి కొంత భరద్వాజ తీర్థం సమీపంలోని నిరుపేదల బిసి కాలనీ పిల్లలకు అందిస్తున్నారు. అలాగే తుఫాను సెంటర్‌లోని గిరిజన పిల్లలకు కొంత అందిస్తున్నారు. మరి కొంత ఆశ్రమం వద్ద వచ్చే భక్తులకు అందిస్తున్నారు. అలాగే మధ్యాహ్నం భోజనాలు స్టార్ హోటల్స్‌కు పోటీగా అందిస్తున్నారు. భోజనాల ముందు పూజలు సంప్రదాయబద్ధంగా ఆరటి ఆకులో భోజనాలు వడ్డిస్తున్నారు. రోజూ వందలాది మందికి ఈ ఆశ్రమం ద్వారా పేదలకు చేయూత లభిస్తుంది.

## ప్రధాన రహదారిలో దర్శనమిస్తున్న వ్యర్థాలను తొలగించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

తిరుపతి కార్పొరేషన్, జులై 7, ప్రభాతవార్త



తిరుపతి నగరంలో ప్రధాన రహదారుల్లో దర్శినమిస్తున్న వ్యర్థాలను తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి కార్పొరేషన్ ప్రకాశం పార్క్ ఉత్తరం వైపు ఉన్న ప్రధాన రహదారిలో దర్శినమిస్తున్నాయి. పక్కనే పోలీస్ స్టేషన్, ముందే భూగర్భ విద్యుత్తు ఉపకేంద్రం, కొద్ది దూరంలోనే సచివాలయం ఉన్నప్పటికి ఈ వ్యర్థాలు అక్కడే ఉన్నాయంటే అధికారులు ఎంత భాధ్యతగా ఉన్నారో అర్థమవుతుందన్నారు. కార్పొరేషన్ అధికారులు ఈ రోడ్డులోనే రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు ఇతర ప్రముఖులు పార్కుకు వచ్చే చాలా మంది ఈ వ్యర్థాల వల్ల ఇబ్బంది పడుతున్నారు. చాలా కాలంగా ఇవి ఇక్కడే ఉండడం వల్ల వాటిలో ఉన్న వ్యర్థ వస్తువుల నుండి విషవాయువులు వెదజల్లే అవకాశం మెండుగా ఉందన్నారు. దీనివల్ల ఆరోగ్యాలు కాపాడుకుందామని పార్కుకి వచ్చే నడకదారులకు అనారోగ్యం మిగులుతుంది. కార్పొరేషన్ సంబంధించిన అధికారులు ఈ రోడ్డులో రాకపోకలు సాగిస్తూనే ఉంటారు. ఈ మధ్యనే ఖాదీ కాలనీ రోడ్డు విస్తరణ పనులు కూడా జరిగాయి. ఎంత జరిగినా ఈ వ్యర్థాలు మాత్రం ఇక్కడి నుంచి తొలగించే పరిస్థితి లేదు. స్మార్ట్ సిటీ అంటే ఇదేనా అనుకునేటట్లు చేయవద్దని ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి శిధిలావస్థలో ఉన్న వాహనాల వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు. ృ

## కళ్ళిపూడి వాసుల కష్టాలు ఎప్పుడు తీరేనో?



-స్మశానానికి దారిలేని వైనం

తొట్టంబేడు, జూలై 7 ప్రభాతవార్త

గత ప్రభుత్వంతో ఎంఎల్‌ఏగా ఉన్న బియ్యపు మధుసూధన్‌రెడ్డి మూడేళ్ళ క్రితం నవంబర్ 3న కళ్ళిపూడి గ్రామంలో పర్యటించారు. ఇక్కడి గ్రామంలో తెలుగుగంగ ప్రధాన కాలువ, మరియు ఇక్కడి నుంచి 7వ బ్రాంచి కాలువకు నీటిని విడుదల చేస్తున్నారు. అయితే గ్రామసమీపంలో ఉన్న 7వ బ్రాంచి కాలువ పైన చిన్నపాటి బ్రిడ్డి ఉండడంతో దీనిపైనే మృతదేహాలను స్మశానానికి తీసుకువెళ్ళాల్సి ఉంది. అయితే ఇక్కడి నుంచి వెళ్ళేటపుడు కొందరు ప్రమాదవశాత్తు తెలుగుగంగ కాలువలో పడి మృతిచెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈసమస్యను గ్రామస్తులు స్థానిక అప్పటి, ప్రస్తుత తాజా మాజీ శాసనసభ్యుడు బియ్యపుమధుసూధన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా 7వ బ్రాంచి కెనాల్‌పై మృతదేహాలను తీసుకెళ్ళేందుకు గంగ అధికారులతో చర్చించి వెంటనే కాలువపై బ్రిడ్డి నిర్మాణానికి రూ.18,50,000లక్షలు మంజూరు చేయించారు. అయితే కాలువపై బ్రిడ్డి నిర్మాణానికి అట్టహాసంగా నిధులు మంజూరయ్యాయని అధికారులకు బ్రిడ్జి నిర్మాణం మంజూరు చేస్తూ అక్టోబర్ 22 2020వతేదీన ఉత్తర్వులు జారీచేస్తూ మంజూరుపత్రం ఇచ్చారు. ఇది ఇచ్చిన మూడేళ్ళుపైగా గడుస్తోంది. అయినా నిర్మాణం ఇప్పటి వరకు జరగలేదు. ఈనిర్మాణాన్ని చెంచయ్య అనే కాంట్రాక్టర్‌చేస్తానని ముందుకువచ్చాడని, అయితే కొన్ని అనివార్యకారణాల వల్ల తప్పుకున్నాడు. ప్రస్తుతం ఎలాంటి నిర్మాణపనులు జరగకపోవడంతో ఉన్న చిన్నపాటి బ్రిడ్జిపైనుంచే మృతదేహాలను స్మశానానికి తీసుకువెళ్తున్నారు. ఇకనైనా ఎంఎల్‌ఏ, తెలుగుగంగ అధికారులు స్పందించి 7వ బ్రాంచి కాలువపై బ్రిడ్జినిర్మాణం చేపడితే ఇబ్బందులు తప్పుతాయని పలువురు పేర్కొంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అయినా ఎంఎల్‌ఏ బొజ్జలవెంకట సుధీర్‌రెడ్డి స్పందించి గంగకాలువపై బ్రిడ్జిని నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుండేలిగుంట సచివాలయాన్ని సందర్శించిన తెదేపా నాయకులు

తొట్టంబేడు, జూలై 7 ప్రభాతవార్త



మండలంలోని గుండేలిగుంట పంచా యతీ సచివాలయాన్ని ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీ నాయుడు ఎంఎల్‌ఏ బొజ్జలవెంకట సుధీర్‌రెడ్డి ఆదే శాల మేరకు సందర్శిం చారు. ఈసం దర్భంగా మురళీనా యుడు మాట్లాడుతూ గుండేలిగుంట పంచాయతీలో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రజలకు సుపరిపాలన అందించాలని పంచాయతీలో గత ప్రభుత్వంలో జరిగినటువంటి ఇసుకమాఫియా, గ్రావెల్ మాఫియా, భూకబ్జాదారులకు చోటులేకుండా నిజమైన అర్హులకు సేవలు చేయాలని అదేవిధంగా ఫించన్లు, హౌసింగ్ నిర్మాణాలు భూమి పట్టాలు రెవెన్యూ , పోలీసు పరంగా పేదలకు న్యాయం చేయాలని అక్కడ సచివాలయ సిబ్బందికి విన్నవించారు. గ్రామ సమస్యల్లో భాగంగా నీటి సమస్య, విద్యుత్‌తోపాటు ఇంకా అర్హులైన వారికి ఫించన్లు, రేషన్‌కార్డులు, వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్లు, ఇతర సౌకర్యాలు, మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఇందుకు ఎంఎల్‌ఏ సహకారం ఉంటుందన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి కె.ఆనందబాబుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చంద్రారెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు క్రిష్టయ్య, గున్నయ్య, లోకనాథం, సాలిరాజ, మాజీ సర్పంచ్ యానాదయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీనస్ స్కాన్స్‌ను ప్రారంభించిన డాక్టర్ సుధారాణి

తిరుపతి హెల్త్, జులై 7, ప్రభాతవార్త



స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో ఆదివారం వీనస్ స్కాన్స్‌ను సుధారాణి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత్రి డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్లు శివతేజ, సందీప్, ఈ స్కాన్స్ రథసారధి వికాస్‌లు ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వారికి ఆహ్వానం పలికారు. ప్రముఖ వైద్యులు పార్ధసారధి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## పూలరాతి నరసప్పకు డాక్టరేట్ ప్రదానం

తిరుపతి విద్య, జులై 7, ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో కర్నూలు జిల్లా రైతు కథలు అనుశీలన అనే అంశం పై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు వర్శిటీ పూలరాతి నర్సప్పకు పిహెచ్‌డి పట్టాను ప్రధానం చేశారు. ఈ సిద్ధాంత గ్రంథానికి పర్యవేక్షకులుగా ఆచార్య వేట శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. పూలరాతి నరసప్ప అనేక పరిశోధన పత్రాలను సమర్పించారు. పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్ధించారు. నరసప్పకు డాక్టర్ ప్రధానం కావడం పట్ల పలువురు అధ్యాపకులు పరిశోధన విద్యార్ధులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీబాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడుగా శేఖర్

తిరుపతి విద్య, జులై 7, ప్రభాతవార్త



శ్రీ బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడుగా శేఖర్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం యూనియన్ పౌండర్ తంగవేలు మేస్త్రీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గాన్ని యూనియన్ సభ్యులు ఆమోదించి ఎన్నుకున్నారు. శ్రీ బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడుగా శేఖర్, ఉపాధ్యక్షులుగా చిరంజీవి, సలహాదారులుగా అల్లాభాషా, ప్రధాన కార్యదర్శిగా జె. రమణ, కార్యదర్శిగా నరసింహులు, కోశాధికారిగా రాము, కమిటీ సభ్యులుగా జి. విజయ కుమార్, తులసి రామి రెడ్డి, శ్రీనివాసులు, హరి, రెడ్డెప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## గంగమ్మ అమ్మవారికి పొంగళ్లు

కేవీబీ పురం, జూలై 7 ప్రభాతవార్త:

మండలంలోని రంగయ్యగుంట పంచాయతీ రంగయ్యగుంట గ్రామంలో వెలసిన గంగమ్మ అమ్మవారికి ఆదివారం ఉదయం గ్రామంలోని మహిళలు అంబళ్లు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం జరిగే గంగమ్మకు పొంగళ్లు పెట్టి అత్యంత వైభవంగా నిర్వహిస్తామని అమ్మవారి ఆశీస్సులు మా గ్రామానికి అభివృద్ధి పథంలో జరుగుతాయనే నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని గ్రామస్థులు తెలిపారు. అమ్మవారికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డు బాగు చేయరా....

కేవీబీ పురం, జూలై 7 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలంలోని ఎంఎ రాజుల కండ్రిగలో సచివాలయం ఎదురుగా ఉన్న శ్రీకాళహస్తి-పిచ్చాటూరు ప్రధాన రహదారి రోడ్డు గుంతగా మారడంతో ప్రమాద బరితంగా మారిందని వాహన దారులు ఆరోపిస్తున్నారు. ఆటోలు బోల్తాలు పడడం, రాత్రి సమయంలో ఎక్కడ గుంత ఉందో తెలియడం లేదని వారు వాపోతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులు స్పందించకపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ప్రమాదాలకు గురై ప్రాణాలు సైతం పోగొట్టుకునే స్థితిలో ఈ రోడ్డు ఉందని తెలిపారు. అధికారులు స్పందించి సచివాలయం ఎదురుగా ఉన్న రోడ్డు గుంతలుగా ఉన్న రోడ్డును బాగు చేయాలని వారు కోరారు. తక్షణం నాణ్యమైన పనులు చేసి గుంతను పూడ్చాలని పలువురు వాహన దారులు కోరుతున్నారు.

## కేవీబీపురం మండలంలో గ్రామ సభలు

కేవీబీ పురం, జూలై 7 ప్రభాతవార్త:

మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సర్పంచ్ దొరబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని పలు సమస్యలను గ్రామసభలో అధికారులకు వినిపించారు. ఎస్సీ కాలనీ వాసులు వాటర్ ట్యాంకు కావాలని కోరారు. దీనికి స్పందించిన సర్పంచ్ ఎమ్మెల్యే ఆదిమూలంకు ముందుగానే ఈ సమస్య తెలిపామని త్వరలోనే పనులు మొదలు పెడతామని వారికి తెలిపారు. గ్రామంలో రోడ్లు, లైట్లు సమస్యలు తీర్చాలని వారు కోరడంతో అన్ని పనులు చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా పారిశుధ్య చర్యలు

విజయపురం, జూలై 7 ప్రభాతవార్త:



మండలంలోని సామిరెడ్డి కండ్రిగ పంచాయతీ గొల్లకండ్రిగ దళితవాడలో ఆదివారం సర్పంచ్ సుబ్రహ్మణ్యం పారిశుధ్య చర్యలు నిర్వహించారు. వీధుల్లో మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ పిచికారి చేశారు. పంచాయతీలో గొల్లకండ్రిగ, సామిరెడ్డి కండ్రిగ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా పొన్నియమ్మ తిరుణాళ్లు

విజయపురం, జూలై 7 ప్రభాతవార్త:



మండలంలోని మంగళంలో ఆదివారం పొన్నియమ్మ తిరుణాళ్లు వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ఆవరణంలో పొంగళ్లు పెట్టి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఎల్ల సముద్రం ఆది ఆంధ్రవాడలో మాతమ్మ తిరుణాళ్ళలో భాగంగా అగ్నిగుండ ప్రవేశం నిర్వహించి మాతమ్మను పురవీధుల్లో ఊరేగించారు. ఆలపాకంలో అంకమ్మకు పొంగళ్లు పెట్టి రాత్రి పురవీధుల్లో ఊరేగించారు. బూచివానత్తం అంకమ్మ కాలనీలో గంగమ్మతల్లికి భక్తులు అంబళి పోసి మొక్కు తీర్చుకున్నారు. ఒరూరులో గ్రామదేవతకు అంబళి పోసి, పొంగళ్లు పెట్టి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కోవూరు ఎంఎల్ఏ రాహుకేతుదోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష ఆదరణ లభిస్తుంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాహుకాల సమయంలో తూర్పు గోదావరి జిల్లా కొవూరు నియోజకవర్గ శాసనసభ్యుడు ముప్పిడి వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులతో జరిపించుకున్నారు. వారు ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో పిఆర్ఓ రవి స్వాగతం పలికారు. వారు ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు. పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలను అందించారు.

## అంకాళమ్మ ఆలయం వద్ద అన్నదానం

శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త

పివిరోడ్డులో వెలసి ఉన్న అంకాళమ్మ ఆలయం వద్ద గత రెండు సంవత్సరాల నుంచి మరాఠీ పాళెం వాస్తవ్యులు అయిన యశ్వంత్‌రావు, బాలాజీరావు, జయగణేష్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో ఈనెల కూడా ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల సహాయసహకారాలు అందించిన డాక్టర్ కృపానిధి, రెడ్డివారి శివకుమార్, క్రాంతికుమార్, ఉపేందర్‌రెడ్డి, రాఘవేంద్ర, గణేష్‌బాబు, సత్యానారాయణరావు, దామోర బాలకృష్ణ, వినీత్‌రెడ్డి, నాగేష్, బాబ్జీరావు, వినోద్‌రావు, అనూష, షర్మిళ, కృష్ణ ప్రియ, శ్రీరాం, అరుణ్, భారత్, అమర్‌నాథ్, సాయిప్రదీప్, అవినాష్‌రెడ్డి, బాలాజీ, ఓంకార్, నాగేంద్ర, వరప్రసాద్, లీలామోహన్, దిలీప్, మయూర్‌ప్రసన్న, రాజేశ్వరరావు, దినకర్‌రెడ్డి, కార్తీకేయన్, చేతలిశర్మ, జయంతిసింగ్, వీరాస్వామి, ఆనంద, దీపాన్షయాదవ్, హరిహరకుమార్, శివప్రసాద్, వినోద్‌కుమార్, సతీష్‌లకు మరాఠీపాళెం వాస్తవ్యులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## శ్రీ దేవినాథ్ మిషన్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు నోటు పుస్తకాలు వితరణ

నారాయణవనం, జూలై 7 ప్రభాతవార్త



మండలంలోని అరణ్యకండ్రిగ పంచాయతీ కైలాసకోనలోని శ్రీ శివశక్తి ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీ దేవినాథ్ మిషన్-చెన్నై వారు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, ప్లేటులు, పెన్సిల్, బాక్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని జిఎన్‌కండ్రిగ యుపి పాఠశాలలో నిర్వహించారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్‌డి ఏకాంబరం, ఎన్ భాస్కరన్, పి గోవిందస్వామి, కందస్వామినాయుడు, బత్తల భాస్కర్‌యాదవ్, కిలారి విజయ్‌కుమార్, శ్రీనివాసయాదవ్, ఆరుముగం, సర్పంచ్ రత్నమ్మ, డిప్యూటీ ఇఒ ప్రభాకర్‌రాజు, శ్రీశివశక్తి ఆశ్రమం నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాద్ రావుకు ఘనస్వాగతం

టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు వేణు బైక్ ర్యాలీ

చంద్రగిరి, జూలై 7 ప్రభాతవార్త:



చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాద్ రావుకు బుచ్చినాయుడుపల్లి మాజీ, టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు వేణు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ఘన స్వాగతం పలికారు. ఎంపిగా భారీ విజయం అందుకుని ఢిల్లీ నుండి మొదటిసారి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న తమ అభిమాన నాయకుడికి ఘన స్వాగత ఏర్పాట్లు గావించి, ఘన సన్మానాలు చేశారు. ఇందులో భాగంగా ఆదివారం వేణు ఆధ్వర్యంలో శ్రీనివాస మంగాపురం నుండి బయలుదేరిన టిడిపి బైక్ ర్యాలీ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని ఎంపి కాన్వాయ్‌తో కలసి చంద్రగిరి బైపాస్ వరకు తీసుకువచ్చారు. చంద్రగిరి బైపాస్ వద్ద ఎస్సీ సెల్ నాయకులు విసిరిపాటి శంకర్, బాలసుబ్రమణ్యం, అమ్ములు నాగరాజ, రామారావు, మండేరావు, రేణుక, సన్నీ, ఇతర దళిత, బిసి నాయకులు ఎంపిని పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించారు.

## గంగమ్మ ఆలయాన్ని దర్శించండి

-రాష్ట్రమంత్రి ఆనంకు కార్పొరేటర్ ఆర్‌సి వినతి

తిరుపతి, జులై 7ప్రభాతవార్త:



రాయలసీమజిల్లాలకే తలమానికంగా ఉన్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని దర్శించి అమ్మవారి ఆశీస్సులందుకోవాలని రాష్ట్రదేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ కోరారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆదివారం ఉదయం కార్పొరేటర్, గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ అనుచరులు ఎస్వీఎం శ్రీధర్, జగన్నాథం, మణినాయుడు, రవితేజనాయుడు, బాలాజీతో కలసి నెల్లూరులో మంత్రిని మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గంగమ్మ ఆలయ ఛైర్మన్‌గా గతంలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగామంత్రినిదుశ్శాలువతోసన్మానించి, శ్రీవారి తీర్థప్రసాదాలు, గంగమ్మ ప్రసాదాలను అందజేశారు.

## 14 అంశాలపై మరింత లోతుగా విచారణ చేయండి

-ఆధారాలతో విజిలెన్స్ ఎస్పీకి నవీన్‌కుమార్‌రెడ్డి నివేదిక

తిరుపతి, జులై 7ప్రభాతవార్తప్రతినిధి:



గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి మాజీ ఈఓ కలసి నిధులు దుబారా చేశారని, శ్రీవాణి ట్రస్ట్ విరాళాలను పక్కదారిపట్టించారని ఆరోపణలతో బిజెపి నేత నవీన్‌కుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీకి నివేదిక అందజేశారు. టిటిడిలో అక్రమాలను నిగ్గుతేల్చాలని, 14అంశాలకు సంబంధించి అవినీతి అక్రమాలపై కూపీ లాగుతున్న విజిలెన్స్ ఎస్పీ కరీముల్లా షరీఫ్‌కు అనేక అంశాలపై ఆధారాలు సమర్పించానని తెలిపారు. గత ఐదేళ్ళలో జరిగిన అనేక రకాల అక్రమాలు, ఇంజనీరింగ్ పనుల నిధులు దుర్వినియోగం, బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవల టిక్కెట్ల గోల్‌మాల్‌పై విచారణ చేయాలని కోరారు. ఆదివారం ఆయన ఎస్పీ షరీఫ్‌ను కలసి గంటసేపు చర్చించినట్లు తెలిపారు. అన్నప్రసాదం, ఇంజనీరింగ్ విభాగం, సేవాటిక్కెట్ల అక్రమాలు, నిధులు ప్రైవేటు బ్యాంకులకు మళ్ళింపు, లడ్డూ తయారీకి వినియోగించే ముడిసరుకుల కొనుగోళ్ళలో అక్రమాలు, నాణ్యతా ప్రమాణాలు వంటివాటికి సంబంధించి సేకరించిన ఆధారాలతో సాక్ష్యాలను అందించానని చెప్పారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తిరుపతిజిల్లా మహిళా కార్యవర్గం ఎన్నిక

-ఎపిఇజిఎ తిరుపతి జిల్లా అధ్యక్షురాలుగా శాంతిదుర్గా

-ఎపిఇజిఎ తిరుపతి జిల్లా కార్యదర్శిగా నాగమణి

తిరుపతిరూరల్, జూలై 07 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) తిరుపతి జిల్లా మహిళా విభాగం నూతన కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక ఆదివారం ఎన్టీఆర్ మహిళా ప్రాంగణములో జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు లక్ష్మీపతి, జిల్లా కార్యధర్శి సుబ్బరాయుడు అధ్యక్షతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అంటే వివిధ డిపార్టుమెంట్స్‌లలో అన్ని క్యాడర్స్ నుండి సంఘంలోకి సభ్యులుగా తీసుకుంటారు. ఎపిజిఇఎ తిరుపతిజిల్లా అధ్యక్షురాలుగా శాంతి దుర్గా, కార్యధర్శిగా నాగమణి, కోశాధికారిగా హరితను ఎన్నుకున్నారు. అలాగే ఆర్గనైజింగ్ కార్యధర్శిగా చిట్టేమ్మ, వైస్ ప్రెసిడెంట్స్‌గా ఈశ్వరమ్మ (ఐ అండ్ పిఆర్), మాధవి, డాక్టర్ ఫర్జానా, డాక్టర్ తేజేశ్వరి, వనజ, కావమ్మ, చందన, అరుణ, కృష్ణవేణిలతో పాటు కార్యవర్గ సభ్యులుగా అరుణదీపిక, నిఖిల, ఆదిలక్ష్మీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమర్షియల్ టాక్స్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాదరెడ్డి, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం తిరుపతిజిల్లా అధ్యక్షురాలు శాంతిదుర్గా, కార్యధర్శి నాగమణి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు గౌరవాన్ని పెంచడంతో పాటు మహిళలకు పరిపూర్ణ భద్రత కృషి చేస్తామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ముఖ్యమైన మానవ వనరులుగా గుర్తింపబడటం, మహిళల ఉద్యోగుల ప్రగతికి ప్రాధన్యత కల్పించడం, మహిళ ఉద్యోగుల సామర్థ్యాన్ని నైపుణ్యాన్ని పెంచడం, మహిళల ఉద్యోగుల నిర్ణయాలకు అధికారతను చట్టభద్రతను కల్పించుటకు కృషి చేస్తామని తెలిపారు.

## తుమ్మలగుంట క్రీడా మైదానంపై రాజకీయాలు వద్దు

-ప్రజా అవసరాల కోసం తుడ నిధులతో అభివృద్ధి చేశాం

-మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతిరూరల్, జూలై 7 ప్రభాతవార్త:




ప్రజా అవసరాల కోసం తుమ్మలగుంట చెరువును దేశంలోనే ఓ రోల్ మోడల్‌గా తీర్చిదిద్దటంతో పాటు అందులో క్రీడా మైదానంతో పాటు ఫ్యామిలీ పార్కును అభివృద్ధి చేయడం జరిగిందని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. తుడ నిధులతో కెవిఎస్ పార్కును అభివృద్ధి చేసామని, అభివృద్ధిపై రాజకీయాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆదివారం కెవిఎస్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెవిరెడ్డి మాట్లాడారు. తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని సద్వినియోగం చేసుకోవడం కాకుండా, ఫ్యామిలీ పార్కులలో సేద తీరుతున్నారని తెలిపారు. కోట్ల రుపాయాలు వెచ్చించి అభివృద్ధి చేసిన క్రీడా మైదానాన్ని నూతనం ఎన్నికైన పాలకులు రాజకీయ కక్ష తీర్చుకునే విధంగా తీర్చుకునే విధంగా తుడ, ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ, అభివృద్ధిని అడ్డుకోవటానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తుమ్మలగుంట చెరువు అన్యాక్రాంతం కాకుండా ఆట స్థలంగా మార్చడం జరిగిందని చెవిరెడ్డి తెలిపారు.

### 16లక్షల మొక్కలతో పచ్చదనం

తుమ్మలగుంట క్రీడా మైదానం ఎంతోమంది క్రీడాకారులను తయారు చేసి, జాతీయ స్థాయి పోటీలకు పంపిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. 16లక్షల మొక్కలు నాటి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూడా క్రీడా మైదానంలో అభివృద్ధి పనులు నిరాటంకంగా సాగాయని, ఆట స్థలాలు అన్నీ పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి తేవడానికి పదేళ్లు సమయం పట్టిందన్నారు. ఇదంతా ప్రజలకు మంచి చేయడానికి చేశామే తప్ప, ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేసారు.

## రూ.3లక్షల 25 వేల విలువైన ఎరువులు సీజ్

### ఏడిఏ నాగార్జున సాగర్



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

వెంకటగిరి, జులై 7, ప్రభాతవార్త సరైన అనుమసులు లేకుండా విక్రయిస్తున్న మూడు లక్షల 28 వేల రూపాయలు విలువ కలిగిన ఎరువుల అమ్మకాలను నిలిపివేసినట్లు ఏడిఏ నాగార్జున సాగర్ తెలిపారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, మండలాల్లో ఎరువుల దుకాణాల్లో విజిఎన్స్ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం ఓ నందు లైసెన్సులు నమోదు కానందున ఎరువులను సీజ్ చేసినట్లు తెలిపారు. నాణ్యమైన ఎరువులు విత్తనాలను అమ్మాలని సూచించారు. అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక ధరలకు అమ్మేవారి లైసెన్స్ రద్దు చేసి 6 ఏ కేసులను పెట్టి కఠినంగా శిక్షిస్తామని ఆచరించారు. విజిలెన్స్ అధికారి జీవినాదం, ఎల్లప్ప, ఏవోలు శిరీష, వరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ



ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజల కోసం నిరీక్షణ

శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ, నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. గత రెండు వారాలుగా ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకునే మండపాల్లో తట్టలకు స్వస్తి చెప్పారు.

**తగ్గని జనం: పూజలకు నిరీక్షణ**

రూ.200దర్శన టిక్కెట్లు 1891 రూ.50ల టిక్కెట్లు 3311 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్ళటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్ట వేసి పర్యవేక్షించారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2791 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1263, రూ.1500ల టిక్కెట్లుతో 329మంది., రూ.2500ల టిక్కెట్లు 245, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 79 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు ఽకూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 101 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 33. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిట కిట లాడింది.

## కన్నికల కొండపై వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

పెనుమూరు, జులై 7 ప్రభాతవార్త:



కన్నికల కొండపై వెలసివున్న సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుచానూరుకు చెందిన రంజిత్ స్వామి వేద మంత్రోఛ్ఛారణతో ఆలయ అర్చకులు గుంటూరు శివరామశర్మ, తారకరామశర్మలు ప్రత్యేక పూజలు చేశారు. మొదటగా స్వామి వారి మూల విరాట్‌కు పాలాభిషేకం నిర్వహించి అనంతరం తొమ్మిది కలశాలు ప్రతిష్టించి గణపతి నవగ్రహ పూజ, శాంతి హోమాలు చేశారు. ధ్వజ స్తంభానికి పంచామృత అభిషేకం నిర్వహించి ఆలయం ఎదురుగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రుద్రయ్యనాయుడు, కృష్ణమూర్తి, గోపాల్‌నాయుడు, జయకుమార్, ఈశ్వర్‌ప్రసాద్, దుర్వాసులు, ఉమామహేశ్వరి, రేఖ, మమత, శ్రీమతి, చంద్రకళ, రాధిక, గౌరి, ధనలక్ష్మి, గుణవతి, గీత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజలకు చేరువచేయండి

### -గుండాల గోపీకి కేంద్రమంత్రి మురుగన్ హితవు

తిరుపతి, జులై 7 ప్రభాతవార్త:



కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను మరింత చేరువచేసి అందేలా చూడాలని కేంద్రసహాయమంత్రి డాక్టర్ మురుగన్ బిజెపి నేతలకు సూచించారు. ప్రధానిగా మూడవసారి మోదీ ప్రజలకు చేపట్టే సంక్షేమం గురించి వివరించాలన్నారు. కేంద్రసహాయమంత్రి డాక్టర్ మురుగన్ ఆదివారం ఉదయం తిరుమల దర్శనానంతరం అలిపిరి వద్ద బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, పార్థసారథి, జనార్ధన్‌రెడ్డి, జయంత్‌కుమార్, దీపక్‌యాదవ్, శాంభోలు హరినాథ్ తదితరులు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. గంగమ్మ తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం





తిరుమల, జులై 7ప్రభాతవార్తప్రతినిధి:

ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 18నుండి కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు



తిరుపతి, జులై 7ప్రభాతవార్త:

తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో మూడురోజులు పాటు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. టిటిడి ఆధ్వర్యంలోనిప్రముఖ శైవాలయంలో ఈనెల 18వతేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే పవిత్రోత్సవాల్లో ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, కళశపూజలు, హోమం. పవిత్ర ప్రతిష్ట నిర్వహిస్తారు. ఆలయంలో తెలిసీతెలియక దోషాల నివృత్తికోసం ఈ ఉత్సవాలు జరుగుతాయి. సాయంత్రం ఆలయ మాఢవీధుల్లో స్వామిఅమ్మవార్లు ఉత్సవర్లు ఊరేగి భక్తులను కటాక్షిస్తారు.

## రాత్రికి రాత్రే ఇండోర్ షటిల్ భవనం కూల్చివేత

### - కక్ష్యలే కారణమా..??



పుంగనూరు, జూలై 7 ప్రభాతవార్త:

పట్టణంలో దాదాపు ఇరవై ఏళ్లుగా క్రీడాప్రేమికులకు ఆటవిడుపుగా ఉన్న ఇండోర్ షటిల్ కోర్టు భవనం శనివారం రాత్రికి రాత్రే కూల్చివేతకు గురైంది. యధావిధిగా ఆదివారం తెల్లవారుజామున షటిల్ ఆడడానికి వచ్చిన క్రీడాకారులు ఇండోర్ భవనం స్థానంలో రాళ్ళగుట్టలు కనుపించడంతో హతాశులయ్యారు. వివరాలిలా ఉన్నాయి. 2024లో పట్టణానికి చెందిన క్రీడాకారులు ప్రజల సదుపాయం కోసం ఇండోర్ షటిల్ భవనం ఏర్పాటునకు స్థలం కోసం దరఖాస్తు చేసుకోవడంతో అప్పటి అధికారులు పట్టణానికి ఆనుకుని ఉన్న కొత్తఇండ్లు శివార్లలోని నాలుగుసెంట్ల భూమిని కేటాయించారు. రూ.80లక్షల విరాళంతో ఫ్రెండ్స్ ఇండోర్‌షటిల్ సంఘం అధ్వర్యంలో పెద్ద భవనాన్ని నిర్మించుకుని, నిత్యం ఇందులో ప్రాక్టీస్ నిర్వహించే వారు. ఈక్రమంలో శనివారం రాత్రికి రాత్రే భవనం కూల్చివేసిన విషయం తెలియడంతో భవన నిర్వాహకులు డాక్టర్ శరణ్, సిఎస్ రాజారెడ్డి, ఎస్ఎస్ లాడ్జి అధినేత హరిప్రసాద్ తదితరులు ఈస్థలాన్ని పరిశీలించి ఈసంఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేశారు. డిఎస్పీ విష్ణురఘువీర్, సిఐ కృష్ణారెడ్డిలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## పోలీసు సిబ్బంది సంక్షేమం అధికారుల బాధ్యత

### - ఎస్పీ మణికంఠ చందోలు



పోలీస్ సిబ్బంది పార్కింగ్ షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ మణికంఠ చందోలు

చిత్తూరు, జులై 7 ప్రభాతవార్త:

పోలీసు సిబ్బంది సంక్షేమం ప్రతి పోలీసు అధికారి బాధ్యత అన్ని ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. ఎస్పీ క్యాంపు ఆఫీసు డ్రైవర్స్ కోసం రెస్ట్ రూమ్, పార్కింగ్ షెడ్‌ను ఎస్పీ మణికంఠ చందోలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సౌకర్యార్థం డ్రైవర్స్ రెస్ట్ రూమ్ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో పోలీసు సిబ్బందికి మంచి సేవలు అందించడంతో పాటు వారి సంక్షేమంను మరింత మెరుగుపరచినట్లు అయ్యిందన్నారు. పోలీసు సిబ్బంది రోజు వారి విధుల్లో పలు కష్టాలు ఎదుర్కొంటారని వారు సౌకర్యవంతంగా వుండటానికి డ్రైవర్స్ రెస్ట్ రూమ్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ ఆరీఫుల్లా, ఏఆర్ డిఎస్పీలు మహబూబ్‌భాషా, ఇలియాజ్ భాషా, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాధరెడ్డి, ఆర్‌ఐలు భాస్కర్, సుధాకర్‌లు, జిల్లా పోలీసు కార్యాలయ ఎఓ మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల బోర్డులు ఏర్పాటు చేయాల్సిందే?

### -కొరవడిన ఎంఈవోల పర్యవేక్షణ




తొట్టంబేడు, జులై 7 ప్రభాతవార్త

పట్టణంలోని కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టారాజ్యాంగా ఫీజులు వేలాది రూపాయలు వసూలు చేస్తున్నా కనీసం మండల విద్యాశాఖ అధికారులు కనీసం పర్యవేక్షణ కూడా చేయకపోవడం శోచనీయం. తొట్టంబేడు మండలంలో రెండు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఇక శ్రీకాళహస్తి పట్టణంలో 23 ప్రైమరీ,, 18 ప్రాథమికోన్నత పాఠశాలలు, 18 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వేసవి సెలవులు పూర్తికాకముందే విద్యాశాఖ అధికారులు పాఠశాలలను పర్యవేక్షించడంలో పూర్తిగా విఫలమయ్యారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ప్రైమరీ, ఎల్‌కెజి, యుకెజిల నుంచి ప్రారంభమవుతుంది. అయితే ప్రైమరీ, ఎల్‌కెజి, యుకెజి, ఒకటో తరగతిలకే సుమారు 20వేలు పైగానే ఫీజులు వసూలు చేసుకుని జేబులు నింపుకుంటున్నారు. సాధారణంగా ప్రైవేటు పాఠశాలల్లో ఏఏ తరగతికి ఎంతెంత ఫీజులు వసూలు చేయాలని ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలన్న సూచనలున్నా ఈనిబంధనలు నామమాత్రంగానే మారాయి. ఒకటో తరగతికే రూ.20వేలు ఫీజులు వసూలు చేస్తున్న తరుణంలో ఒక పదోతరగతికి ఎంత వసూలు చేస్తారో తల్లిదండ్రులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక పాఠశాలల్లో ఒలిపింయాడ్, అబాకస్, స్పోర్ట్ కోటా, పాఠశాల డొనేషన్ అంటూ వేలాది రూపాయలు ఫీజులు దండుకుంటున్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలను కార్పొరేట్ పాఠశాలల్లోనే చదవాలంటూ అప్పుడు చేసి మరీ చేర్పిస్తున్నా వారు కనీసం ఫీజులు తగ్గించడం లేదు. సమవస్త్రాలు, పుస్తకాలు తమ వద్దనే కొనాలన్న నిబంధనలు పెడుతున్నారు. ఇకనైనా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండల విద్యాశాఖ అధికారులు స్పందించి కార్పొరేట్, ప్రైవేటు పాఠశాల వద్ద ఏఏ తరగతులకు ఎంతెంత ఫీజులు వసూలు చేస్తున్నారోఫ్లెకీలు ఏర్పాటు చేసేలా చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

## వైభవంగా మహా కుంభాభిషేక వేడుకలు

### నాగాలమ్మను దర్శించుకున్న భక్తులు



నగరి, జూలై 7 ప్రభాతవార్త: నగరి మున్సిపల్ పరిధి, పుదుపేటలో నిర్మించిన నాగదేవత ఆలయ కుంభాభిషేక వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉదయం మహా పూర్ణాహుతి పూజలనంతరం కుంభాభిషేక సంబంధిత ప్రధాన కలశాన్ని మంగళవాయిద్యాల నడుమ ప్రదక్షిణగా తీసుకొచ్చారు. గర్భాలయ విమాన కలశానికి కుంభాభిషేకం చేశారు. కుంభాభిషేకం జలం కోసం భక్తులు ఆలయం చుట్టూ బారుల తీరారు. శిఖరంపైకి వెళ్లి కలశాలపై పుష్పాలను చల్లి మొక్కుకున్నారు. అనంతరం గర్భాలయంలోని నాగదేవత ప్రతిమకు మహాభిషేకం చేశారు. అభిషేకాన్ని వీక్షించడానికి భక్తులు బారులు తీరారు. అభిషేకానంతరం నాగదేవత ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించి కర్పూర హారతులు ఇచ్చి భక్తులు దర్శించుకున్నారు. కుంభాభిషేక ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుంభాభిషేక ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## లాభాల బాటలో ముద్ద బంతి సాగు

వెంకటగిరి రూరల్, జూలై 7 ప్రభాతవార్త:



వెంకటగిరి సబ్ డివిజన్‌లోని సన్న చిన్నకారు ఉద్యన వన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయతీలను సద్వినియోగం చేసుకోవాలని వెంకటగిరి సబ్ డివిజన్ ఉద్యనవ శాఖ అధికారి ఆనంద్ రెడ్డి అన్నారు. వెంకటగిరి, బాలాయపల్లి మండాలల్లో రైతులు ముద్ద బంతి సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లడుతూ బంతి సాగులో మేలు రకం విత్తనాలు ఎంపిక చేసుకోని రసయాన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడటం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పోందవచ్చునని తెలిపారు. కూరగాయ విత్తనాలు 50 శాతం రాయతీ ఉంటుందని అదేవిదంగా పండ్లు తోటలు పెంపకం రైతులుకు కూడా రాయతీలు లబిస్తున్నట్లు వివరించారు. రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ రాయతీలపై ఆవగహన కల్పిస్తామని తెలిపారు. అదేవిదంగా వెంకటగిరి, బాలయపల్లి మండాలల్లో ఉన్న కురగాయ తోటలను పరిశీలించినట్లు తెలియజేశారు.

## ఆహ్లాదకరంగా మల్లేశ్వర కోన

### పెరిగిన పర్యాటకుల తాకిడి



కోనమల్లేశ్వర కోనలో ఉన్న జలపాతం

వెంకటగిరి, జులై 7, ప్రభాతవార్త

వెంకటగిరి ప్రాంతంలోని వెలిగొండ అడవుల్లో ఉన్న కోన మల్లేశ్వర కోన జలపాతం పర్యాటకులకు విడిదిగా మారింది. పిల్లలు పెద్దలు కోన మల్లేశ్వర కోనకు వెళుతున్నారు. వెంకటగిరికి ఈ కోన దాదాపు 7 కిలో మీటర్ల దూరంలో ఉంది. కోన మల్లేశ్వర కోనలో అగస్త్య మహా ముని శివలింగాన్ని ప్రతిష్టించారని పెద్దలు చెప్తున్నారు. కోన మల్లేశ్వర కోనలో ఉన్న జలపాతంలో స్నానాలు ఆచరించి శివలింగానికి పూజలు చేస్తుంటారు. ప్రతి సోమవారం భక్తులు సంఖ్య ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. కార్తీక మాసంలో అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు ఇతర భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి అక్కడ వాన భోజనాలు చేస్తుంటారు. కొండల మధ్యలో ఉన్న కోనమల్లేశ్వర కోన జలపాతం ఎంత కాలం ఆహల్లాదకర వాతావరణంలో ఉంటుంది. భక్తులు అక్కడకు వెళ్లి ప్రశాంతమైన వాతావరణంలో గడుపుతుంటారు. వేసవి కాలంలో కోన మల్లేశ్వర కోన పర్యాటకులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కోన మల్లేశ్వర కోనలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

## మరమ్మతులకు నోచుకోని రహదారులు

### అవస్థలో ప్రయాణికులు



సోమల, జులై 7, ప్రభాతవార్త

అడుగుకోగుంత బారకో గొయ్యి ఇది పెద్దప్పరపల్లి సోమల ప్రధాన రహదారి పరిస్థితి. గత పది సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో తారు రోడ్డు నేడు మట్టి రోడ్డుగా మారింది. సోమల టౌన్ మీదుగా వెళ్లే రహదారి మరి అధ్వానంగా మారింది. సచివాలయం సమీపంలో పెద్ద గొయ్యి ఏర్పడడంతో తాత్కాలికంగా ఎర్రమట్టి తోలారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టి తోలారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టి బురదగా మారి ప్రయాణికులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. 15 కిలో మీటర్లు ప్రయాణించాలంటే 60 నిమిషాల సమయం పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. సరస్వతీపురం వద్ద మొకాటిలోతు నీళ్లు గుంతల్లో నిలవడంతో ఆ వైపు ప్రయాణించే కార్లు, ద్విచక్రవాహనాలు ఆ గుంతల్లో ఇరుక్కుపోవడంతో పాటు ఇంజనులో నీరు చేరి వాహనాలు పాడవుతున్నాయి. కెపాసిటికి మించి ఇసుక లారీలు వెళ్లడంతో మరింత అధ్వాన స్థితికి రోడ్డు చేరుకున్నాయి. పెద్ద ఉప్పరపల్లి నుంచి నిత్యం మందలాదిమంది విద్యార్థులు, వ్యాపారస్తులు నిత్యం సోమల మీదుగా ప్రయాణిషిస్తుంటారు. ఆరు పంచాయితీలలోని 15 వేల జనాభా ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి ముఖ్యమైన రహదారిని పాలకులు గాని అధికారులు గానీ గతంలో పట్టించుకోకపోవడంతో రోడ్లు బురదగుంట్లగా మారడం జరిగింది. ఇప్పటికైనా పాలకులు పట్టించుకోని రహదారికి మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.